భారతదేశ పరిస్థితి: కొన్ని ధోరణులు

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కీ. శే. అజయ్ ఘోష్ జనవరి 13 న ఆకస్మికంగా మరణించడానికి పదిరోజులకు ముందుగా ఈ వ్యాసాన్ని 'వరల్డు మార్క్సిస్ట్ రివ్యూ'- పత్రికకై వ్రాశారు. ఆ పత్రిక ఫిబ్రవరి సంచికలో ఈ వ్యాసం ప్రకటించబడింది. దానిని మార్చి 25 న్యూఏజ్ పత్రిక ప్రకటించింది ఈ వ్యాసంలో ఆఖరు భాగమైన జనరల్ ఎన్నికల ప్రస్తావనను వదలివేసి, మిగతా వ్యాసాన్నంతా ప్రకటిస్తున్నాము.—(సం)

కీ. శే. అజయ్ ఘోష్

1961 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 14 సంవత్సరాలు పూర్తయినాయి ఈ పద్నాలుగు సంవత్సరాల కాలంలోనూ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ముఖ్యమైన మార్పులు జరిగాయి. 1947 వరకూ భారతదేశం బ్రిటను వలస రాజ్యమని అందరకూ తెలుసు భారతదేశ ఆర్థిక వ్యవస్థ అస్వస్థమైన వలస ఆర్థిక వ్యవస్థ దాని ఆర్థిక లక్షణాలివి:

1. జాతీయార్థిక వ్యవస్థలో, వ్యవసాయానికి ఆధిక్యత ఫ్యూడల్ విశాలం యొక్క ఎలీయమైన అవశేషాలు వ్యవసాయంలో ఆదిమకాలపు పద్ధతులు; తక్కువ ఉత్పత్తి

(2) చాల బలహీనమైన పారిశ్రామిక పునాది సంవత్సరానికి 10 లక్షల టన్నులు మాత్రమే ఉక్కు ఉత్పత్తి. యంత్ర పరికరాల పరిశ్రమలు, భారీ ఇంజనీరింగు పరిశ్రమలు ఇంచుమించు శూన్యం జరిగిన పారిశ్రామికాభివృద్ధి కాస్తా, చిన్న పరిశ్రమల రంగంలోనే జరిగింది.

(3) జాతీయాదాయమూ, తలసరి ఆదాయమూ చాలా తక్కువ

(4) సాంస్కృతికంగా వెనుకబడిన తనమూ, అక్షరాస్యత చాలా తక్కువ శాతం; చావు సంఖ్య చాలా ఎక్కువ

5. అన్నిటికన్నా ముఖ్యమైంది: పారిశ్రామిక, వాణిజ్య, బ్యాంకింగు తదితర అన్ని ఆర్థికరంగాల్లోనూ బ్రిటిషు పెట్టుబడి ఆధిపత్యం

తదితర వలసదేశాలతో పాటుగా భారతదేశంకూడ పైన చెప్పిన ఉమ్మడి లక్షణాలు కలిగి వుండడంతో పాటు, కొన్ని ప్రత్యేక లక్షణాలనుకూడ కల్గివుంది. తదితర వలసదేశాల ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూస్తే, భారతదేశం అభివృద్ధిపొందిన వలసదేశం, అంటే భారతదేశం తదితర వలసలకన్నా కాస్త ఎక్కువ అభివృద్ధిచెందిన దేశం భారతదేశానికి జాతీయ బూర్జువావర్గం కూడా వున్నది. తదితర వలసదేశాల్లో వున్న జాతీయ బూర్జువావర్గం కన్న భారతదేశంలో జాతీయ బూర్జువాల సంఖ్య ఎక్కువ; వీరు ఆ దేశాల బూర్జువాలకన్నా బలవంతులు

ఈ జాతీయ బూర్జువా వర్గమూ, అభ్యుదయకర మేధావి వర్గమూ దేశ వ్యాప్తంగా ప్రజావ్యాప్తిగల ఒక రాజకీయపార్టీని నిర్మించాయి ఆ పార్టీ పేరే భారత జాతీయ కాంగ్రెసు. ఈ సంస్థకు అన్ని తరగతుల ప్రజల్లోనూ పలుకుబడివుండేది. జాతీయ విముక్తి ఉద్యమంలో కాంగ్రెసు నాయకత్వ పాత్రవహించింది

కార్మిక వర్గం జాతీయోద్యమంలో పాల్గొన్న ముఖ్యశక్తి అయినప్పటికీ, ప్రధానంగా అది కాంగ్రెసు రాజకీయ పలుకుబడి క్రిందనే వుంది అందువలన 1947 లో భారతదేశం జాతీయ స్వాతంత్ర్యం పొందినపుడు, అధికారం జాతీయ బూర్జువావర్గానికీ, అదిపార్టీ అయిన కాంగ్రెసుకూ దక్కడం తప్పనిసరి అయింది

బ్రిటిషు పాలనకు మూల సంభాలుగా వున్న సంస్థానాధీశులు, జమీందార్లు వగైరా ఫ్యూడల్ శక్తులు కూడా అప్పటికి అఖ్యాతిపాలైనాయి. అందువలన కాంగ్రెసును సవాలు చేయడానికి ఆశక్తులు చాలబలహీనంగా వున్నాయి.

కాంగ్రెసు ప్రభుత్వాలు భారత కేంద్రంలోనూ, అన్ని రాష్ట్రాల్లోనూ, చివరకు మాజీ సంస్థానాల్లోనూ కూడా ఏర్పడాయి. (మాజీసంస్థానాలు భారతదేశంలో మూడవ వంతు ఉన్నాయి) కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద ఏర్పడిన మంత్రివర్గం 28 నెలలు పరిపాలించిన ఒక్క కేరళ రాష్ట్రంలో మినహా, తక్కిన్న అన్ని రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ ఈ పద్నాలుగు సంవత్సరాలూ అవిచ్ఛిన్నంగా కాంగ్రెసు ప్రభుత్వాలే కొనసాగాయి.

పార్లమెంటులోనూ, అన్ని రాష్ట్రాల్లోనూ (అప్పుడు ఒక కేరళలో మినహా) కాంగ్రెసు అత్యధిక సంఖ్యాబలాన్ని కల్గివుంది అందువలన, భారతప్రభుత్వం తన విధానాలను అమలు పరచడానికి, అంతరంగికంగా ప్రత్యేక అత్యంత అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి

భారతదేశంలో సహా నూతనంగా విముక్తిపొందిన దేశాలు, సత్వర ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రపంచ పరిస్థితి కూడా చాలా అనుకూలంగా వుంది. ప్రపంచ జనాభాలో మూడవ వంతు నివసించే భూభాగంలో సోషలిజం విజయవంతమైంది. సోవియట్ యూనియనూ, తదితర సోషలిస్టు దేశాలూ అద్భుతమైన ఆర్థిక పురోగతిని సాధించాయి ఈ సోషలిస్టు దేశాలు, నూతనంగా స్వాతంత్ర్యంపొందిన దేశాలకు సహాయం చేయడానికి సంసిద్ధం అయ్యాయి ఈ కారణాలన్నిటి మూలంగా నూతనంగా స్వాతంత్ర్యంపొందిన దేశాలకు ఒక బలీయమైన ఆయుధం లభించింది. సామ్రాజ్యవాదుల శక్తిని నిరోధించి, స్వతంత్ర విధానాన్ని ఈ దేశాలు అనుసరించడానికి వీలు ఏర్పడింది.

ప్రభుత్వ రంగంలో భారీ, కీలక పరిశ్రమలభివృద్ధిని సాధించడంలో, సోవియట్ యూనియనూ, తదితర సోషలిస్టుదేశాలూ చేసిన సహాయం అద్భుతమైన ప్రాధాన్యాన్ని కల్గివుంది ఇటీవల సోవియట్ అధ్యక్షుడు యల్ బ్రెజ్నేవ్ భారతదేశం సందర్శించినప్పుడు, అన్నిపార్టీలకు చెందినటి దేశభక్తిభావాలు కలిగిన వారందరూ హర్షించారు. ఆయన పర్యటన, ఈ ఉభయదేశాల స్నేహాన్ని మరింత బలవత్తరం చేసింది

జాతీయార్థిక వ్యవస్థను పటిష్టం చేయాలి

దేశ విభజన వలన ఆర్థిక ఒడుదుడుకులూ, తదితర చిక్కులూ ఏర్పడ్డాయి. అయినప్పటికీ మొత్తంగా చూసినప్పుడు, రాజకీయార్థిక పరిస్థితులు సత్వరాభివృద్ధికి అనుకూలంగా వున్నాయి. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో నేడున్న వాస్తవ పరిస్థితిని పరిశీలించాలి. ఈ పరిస్థితి, నూతనంగా విముక్తిపొందిన దేశాలకు పెట్టుబడిదారీ విధానంలో జరిగే అభివృద్ధికిగల అవకాశాలనూ, పరిమితులనూ కొట్టవచ్చినట్లు చూపుతుంది.

పారిశ్రామిక ఉత్పత్తి సూచిక, 1950-51 లో 100 వుంటే 1960-61లో 194 కు పెరిగింది ఈ పెరుగుదల రేటు చిన్నంగా సాగింది. పెరుగుదల సంవత్సర సంవత్సరానికి ఒకేమాదిరిగా లేకపోయినప్పటికీ, ఉత్పత్తి ప్రతి సంవత్సరమూ, క్రితం సంవత్సరం కన్నా హెచ్చింది.

ఈ పెరుగుదల పరిమాణార్థకమే కాదు మూడు ఉక్కు కర్మాగారాలు నిర్మింపబడ్డాయి; మరొకటి నిర్మించాల్సివుంది. ఇవన్నీ ప్రభుత్వరంగంలో నెలకొల్పబడ్డాయి. ఉక్కు ఉత్పత్తి 1950-51 లో 10 లక్షల టన్నులుండే, 1960-61 నాటికి 22 లక్షల టన్నులకు పెరిగింది; 1965-66 నాటికి 69 లక్షల టన్నులవుతుందని అంచనా 1950 నుండి యంత్రపరికరాల ఉత్పత్తి 16 రెట్లయింది.

1950-51 లో బొగ్గు ఉత్పత్తి 3 కోట్ల 20 లక్షల టన్నులు ఇప్పుడా ఉత్పత్తి 5 కోట్ల 40 లక్షలకు చేరుకుంది. గత పదిసంవత్సరాల్లోను విద్యుచ్ఛక్తి మూడురెట్లయింది.

ఈ పెరుగుదల ముఖ్యంగా భారీ, కీలక పరిశ్రమల పెరుగుదల, ఆర్థిక స్వాతంత్ర్యానికి కీలకమైనట్టిది ప్రాముఖ్యమైన పాత్రవహించిన ప్రభుత్వ రంగమే లేకపోతే అట్టి పెరుగుదల అసాధ్యమయ్యేది. ప్రభుత్వరంగ పరిశ్రమలకు చెల్లించిన పెట్టుబడి రు 81 కోట్లనుండి రు 465 కోట్లకు పెరిగింది. అనగా పారిశ్రామిక రంగంలో మొత్తం పెట్టుబడిలో 80 శాతం అన్నమాట.

ప్రభుత్వరంగమూ, భారీ, కీలక పరిశ్రమల అభివృద్ధిలో సోషలిస్టు దేశాలతో భారతదేశ సహకారమున్నది [illegible] కూడాను. 1960 సెప్టెంబరు నాటికి భారతదేశానికి సోషలిస్టు దేశాలనుండి రు 420 కోట్లు అప్పుగా ముట్టింది

సామ్రాజ్యవాద దేశాలు చేసేసహాయానికీ, సోషలిస్టు దేశాలు చేసే సహాయానికీ గుణాత్మకమైన భేదమున్నది అట్టి గుణాత్మక భేదము ఈ దిగువ మూడు ముఖ్యలక్షణాలవలన ఏర్పడింది.

1. మన ఆర్థిక స్వాతంత్ర్యానికి అత్యంత కీలక ప్రాముఖ్యం కల్గిన పరిశ్రమలకు సోషలిస్టు దేశాలు సహాయం చేస్తున్నవి భిలాయ్ ఉక్కు కర్మాగారం ప్రధాన ఉదాహరణ: ఇప్పుడు రాంచీలో నిర్మింపబడుతూవున్న భారీ యంత్ర కర్మాగారం కూడ భిలాయ్ కర్మాగారమంత ప్రాముఖ్యం కలదే. ప్రభుత్వ, తదితర రంగాల్లో మన నూనె పరిశ్రమకిది పునాదులు వేసుంది

2 వడ్డీ రేటు చాలా తక్కువ

3. అప్పు చెల్లించడానికి విదేశ మారక ద్రవ్యము అవసరం లేదు, రూపాయిలలోనూ, భారతదేశంలోతయారయిన సరుకుల రూపంలోనూ చెల్లించవచ్చు.

ఇక సామ్రాజ్యవాద దేశాల సహాయం సంగతి చూదాం. పైన తెల్పినంతటి ప్రాముఖ్యంలేని పరిశ్రమలకు సర్వ సాధారణంగా ఆ దేశాలు అప్పు లిస్తున్నాయి; వడ్డీ రేటు సోషలిస్టు దేశాల వడ్డీరేటు కన్నా చాలా ఎక్కువ, విదేశ ద్రవ్యంలో ఆ అప్పులను చెల్లించాలి. భారతదేశం ఎగుమతులకంటే, దిగుమతులే ఎక్కువ అందువలన సామ్రాజ్యవాదులిచ్చే రుణాలనుచెల్లించుటకు ఇంకా ఎక్కువ అప్పులు చేయాల్సి వుంది.

పసలేని వాదనలు

సామ్రాజ్యవాదులూ, ప్రపంచ బ్యాంకువంటి సామ్రాజ్యవాద సంస్థలూ భారత పారిశ్రామికాభివృద్ధిని ఎన్నడూ సానుభూతితో చూడలేదు. ఉదాహరణకు ఈ విషయం గమనించండి: రైలింజన్లను తయారుచేసుకోవడానికి పది సంవత్సరాలక్రితం భారత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును అప్పు అడిగింది; ఆ కోర్కెను ప్రపంచబ్యాంకు నిరాకరించి, ఒక గొప్ప సలహా ఇచ్చింది! భారతదేశ "స్వప్రయోజనాల"దృష్ట్యా రైలింజన్లను కెనడా తదితర దేశాలనుండి కొనడం భారతదేశానికే మంచిదనీ, అది ఆర్థికంగా లాభదాయకమనీ ఆ సంస్థ సలహా యిచ్చింది.

ఈ వాదనలోగల పసలేని తనమూ, ఈ వాస్తవం పరిశీలిస్తే బోధపడుతుంది చిత్తరంజన్ కర్మాగారం ఇప్పుడు సంవత్సరానికి రెండువందల రైలింజన్లను తయారుచేస్తున్నది. భారతదేశం ఎలక్ట్రిక్ రైలింజన్లను కూడా తయారుచేయడం ప్రారంభించింది

భారతదేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమలూ, భారీ ఇంజనీరింగు పరిశ్రమలూ అభివృద్ధి చెందకుండా చేయాలని పాశ్చాత్య దేశాలు కాయికష్టలా ప్రయత్నించిన సంగతి అందరెరిగినదే. వాస్తవానికి, సోవియట్ యూనియన్ భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి పెడతానన్న తర్వాతనే, బ్రిటిషు, పశ్చిమజర్మనీ సంస్థలు దుర్గాపూర్ లోనూ, రూర్కెలాలోనూ ఉక్కు కర్మాగారాలను కట్టివ్వడానికి ముందుకు వచ్చాయి రూర్కెలాలో జరిగే నాణ్యం తక్కువ పనితనాన్ని గురించి భారత పత్రికలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి.

భారీపరిశ్రమల విషయంలోనూ, ప్రభుత్వ రంగంలోనూ, భారతప్రభుత్వం "నెమ్మదిగా సాగాలని" ప్రపంచ బ్యాంకు పదేపదే సలహా ఇచ్చింది ప్రభుత్వరంగాన్ని "విస్తరింపచేయడం" కన్నా, దృఢతరం చేసే విధానాన్ని దెబ్బగొట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది

ఈ సలహా యావత్తు దేశ ప్రయోజనాలకు విరుద్ధమైంది; చివరకు జాతీయ బూర్జువావర్గ ప్రయోజనాలకు కూడ విరుద్ధమైంది. అందువలన భారత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సలహాను ఆమోదించ లేదు.

సామ్రాజ్యవాదు లనుసరించిన పద్ధతులు ఒక్క ఆర్థిక రంగానికి మాత్రమే పరిమితమై లేవు

వారు, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు, భారత దేశాన్ని తమపై ఆధారపడి ఉండేట్లు చేయాలనుకుంటున్నారు. దురాక్రమణ వాంఛాపూరిత సైనిక కూటములు, సామ్రాజ్యవాదు లనుసరించే నూతన వలసవిధానంలో ఒకభాగం భారత దేశాన్ని అట్టి సైనిక కూటముల్లోకి లాగాలనేదికూడ వారి కోరిక .

ఈ లక్ష్యాన్ని వారు మనసులో పెట్టుకుని, భారత, పాకిస్థాన్ల మధ్యగల విభేదాలను తీవ్రతరం చేశారు, భారతదేశంపట్ల కజ్జాకోరు వైఖరిని ఎక్కువగా అవలంభించే టందుకు పాకిస్థాన్ పాలకులను వారు ప్రోత్సహించారు.

అమెరికా, పాకిస్థాన్ కు పెద్దఎత్తున సైనిక సహాయం చేసింది. ఈ సహాయోద్దేశ్యం ఇది. సోవియట్ యూనియన్ కు, సోషలిస్టు ప్రపంచానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ ను ఒక సైనిక స్థావరంగా మార్చాలనేది అంతేకాదు, భారత దేశంపై ఒత్తిడితెచ్చి, భారతదేశాన్ని వినాశకరమైన సాయుధ పోటీలోకిదింపి ఆర్థికాభివృద్ధిని తగ్గించాలనేది; భారత దేశం శాంతి, తటస్థ విధానాలను విసర్జించేట్లు చేయాలనేదీను.

ఇటీవల, భారతదేశంపట్ల అమెరికా అనుసరించే ఎత్తుగడల్లో కొన్ని మార్పులు వచ్చాయి కాని అసలు లక్ష్యం యథాతథంగానే వుంది.

భారతదేశాభివృద్ధికి, భారీ, కీలక పరిశ్రమల నిర్మాణమేగాక, జాతీయాదాయంలో సగం ఆదాయాన్నిచ్చు నట్టి 70 శాతం జనం జీవనోపాధి అయిన వ్యవసాయం నిజమైన వెల్లువ అవసరం.

బ్రిటిషు పరిపాలనలో, వ్యవసాయోత్పత్తి 1900 సంవత్సరంనాటి నుండి ఇంచుమించు స్తంభించిపోయేవుంది, కాని జనాభా మాత్రం 33 శాతం పెరిగింది ఆ విధంగా ఆహారాన్ని ఎగుమతిచేసే దేశంగావున్న భారత దేశం ఆహారాన్ని దిగుమతి చేసుకొనే దేశంగా తయారైంది.

గత పది సంవత్సరాల్లో ఈ విషయంలో కొంత అభివృద్ధి జరిగింది. 1950-51లో ఆహారధాన్యాల ఉత్పత్తి 5 కోట్ల 20 లక్షల టన్నులు; ఇప్పుడేమో 7 కోట్ల 60 లక్షల టన్నులుంది.

ఈవిధంగా పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి ఫలితంగా మొత్తం జాతీయాదాయం గత పది సంవత్సరాల్లోనూ సుమారు 42శాతం పెరిగింది.

పైన చెప్పినదాన్నిబట్టి భారతదేశ పారిశ్రామిక, వ్యవసాయిక రంగాలూ, మొత్తం ఆర్థిక వ్యవస్థా, స్వాతంత్ర్యం పొందిన తర్వాత సంవత్సరాల్లో కొంత పురోగతిని సాధించాయి. మన జాతీయ స్వాతంత్ర్యం 1947నాటికన్నా ఇప్పుడు దృఢమైన ఆర్థిక పునాదిపై నిల్చివుంది.

ఈ పురోగతి సాధారణం చేసుకొని, భారత ప్రభుత్వం తాననుసరించిన ఆర్థిక, రాజకీయ విధానాలు సరైనవేనని చెప్పుకొంటోంది తమ ప్రణాళికలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాయని ప్రభుత్వం చెప్పుకుంటోంది.

భారత ప్రభుత్వం ఇప్పుడు తృతీయ ప్రణాళిక ప్రతిపాదలను ప్రకటించింది. ఈ ప్రణాళికలో ఈ వాగ్దానాలున్నాయి: తృతీయ ప్రణాళికాంతానికి, ఆహారధాన్యాలుత్పత్తి 10 కోట్లు-10 కోట్ల 50 లక్షల టన్నుల మధ్య వుంటుంది; ఆహార స్వయంపోషకత్వం ఏర్పడుతుందని అంచనా వారికి లక్షల టన్నుల ఉక్కు, 80 వేల టన్నుల అల్యూమినియం వగైరా. 1951 లో జాతీయాదాయం రు. 10 వేల 240 కోట్లు; 1960 61 లో రు. 14వేల 500కోట్లు; వచ్చేసంవత్సరాల చివరకు 19 వేలకు చేరుకుంటుందని అంచనా; అంటే జాతీయాదాయం 80 శాతం పెరుగుతుందని అంచనా.

భారత బూర్జువావర్గం, ప్రజలలో తన రాజకీయాధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి, ఈ తృతీయ ప్రణాళిక నివేదికను ఒక బలీయమైన సైద్ధాం

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

రకరకాల వాటి గురించి కథలు

ఎడారి బిడ్డ, ఇసుక

ఇసుక ఎడారి కడుపు-పుట్టిన బిడ్డే. అయినా దారుణమైన, మహా క్రూరమైన గాడ్పులకు లోబడి ఉండవలసి వచ్చింది.

ఆ ఇసుక రేణువులు అనేక కష్టాల పాలు కావలసివచ్చింది. ఆ అణువులకు రూపం వుంటుంది, కానీ యిట్లాంటిదని చెప్పటం మాత్రం మహా కష్టం వాటి మనస్సు బహు మెత్తన. ఆ గాడ్పుకు ఆ ఇసుక రేణువులన్నీ ఒక్కమాటు కలిసికట్టుగా యెదురు తిరిగాయి గాడ్పు, వాటిని చెల్లాచెదురుచేసి లోకమంతటా వెదజల్లి విడగొట్టింది. ఆ తరువాత గాడ్పు జాడ లేకుండా మాయమై పోయింది.

ఇసుక, యీ దారుణత్వానికి తట్టుకొనలేకపోయింది. ఒకసారి గాడ్పుతో యిట్లా అన్నది:

"మమ్మల్ని ఇటూ అటూ చెరిగి పొయ్యకు. ఇక మేము స్వేచ్ఛగా, యథేచ్ఛగా ఒకరిజోలిలేకుండా బ్రతుకుతున్నాము!"

ఆ మాటకు గాడ్పుకు పట్టరానంత కోపం వచ్చింది

"ఇష్టమొచ్చినట్టు వుండాలని అనుకుంటున్నారా? ఆ మాట అన్నందుకు మిమ్మల్ని భూగోళపు అంచులకు ఊది పారేస్తాను!" అనన్నది రుద్రాంతంతో.

ఆ కోపంతోటే గాడ్పు రివ్వున వీచింది ఆ దెబ్బతో ఇసుక పోయి భూగోళపు అంచున పడ్డది. అది కొత్త చోటు. ఇంతకుముందు అక్కడ ఇసుకన్న దేలేదు అంతటాపచ్చగా వుంది పచ్చగడ్డి. ఒక పొడవుపాటి గోధుమ మొక్క పడగవిప్పి ఆడినట్టు గాలిలో ఆడుతున్నది అదే ఆ ఇసుక స్వాగతమిస్తున్నట్టుగా వుంది

"ఏం ఇంతదూరం వచ్చారు ఇంకా ఎక్కడికి వెళ్ళాలని అనుకుంటున్నారు?" అని అడిగింది ఆ గోధుమ మొక్క ఇసుకను.

అప్పుడు ఇసుక, ఆ గోధుమ మొక్కకు తన కథంతా చెప్పి, తన కొచ్చిన కష్టమంతా మొరపెట్టుకున్నది

"మీకు ఎవరు సహాయపడగలరో నేను చెప్పగలను. ఇక్కడ ఒక పెద్ద రాక్షసుంత బలంగల ఆయన వున్నారు. భూమిమీద ఆ రాక్షసుణ్ని అడ్డుకొనగలిగిన వాళ్లు ఎవరూలేరు. గ్రహాలైనా సరే ఆయన్ను ఏమీ చెయ్యలేవు నేనెంత బలహీనమైనదాన్నో మీకు తెలుసుగదా; నన్ను ఎవ్వరూ బాధపెట్టలేరు. నా జీవితం అజ్ఞాతంగా గడిచిపోతుందని అనుకున్నాను. ఇంతలో ఆయనవచ్చి దేవుడిలా ఆదుకున్నారు నన్ను ఈ మెత్తటి నేలలో నిలబెట్టారు నాకు ఇన్ని నీళ్ళు పోశారు. ఇప్పుడు యెట్లావున్నానో చూడండి. నా పాత మిత్రులు ఎవ్వరూ

యఫ్. క్రివిన్

నన్ను గుర్తుపట్టలేరు కూడా" అనన్నది ఆ గోధుమమొక్క.

"అయితే ఆయన పేరేమిటి?" అని అడిగింది ఆతురతతో ఇసుక.

"ఆయన పేరు స్టెపాన్. అదుగో ఆయన ఉండేది అక్కడే, ఎంతో దూరం పోనక్కరలేదు అక్కడ ఉంటున్న వాళ్ళందరికీ ఆయన బాగా పరిచితుడే"

ఇసుక ఈ సమాచారం చెప్పినందుకు గోధుమ మొక్కకు ధన్యవాదాలు అర్పించింది కొంతసేపటికి ఒక చిరుగాలి వచ్చి దానికి సాయపడ్డది. ఆ చిరుగాలే కొన్ని మీటర్ల దూరం ఆ ఇసుకను తన భుజాలమీద కూర్చోబెట్టుకొని తీసుకువెళ్ళింది అంతదూరం నడవాలన్నా ఆ ఇసుక రేణువులకు కష్టమైన విషయమే

మూడు నాలుగు రోజులకల్లా ఇసుకకు అక్కడ ఒక కర్రల వంతెన కనిపించింది. అది స్తంభాలమీద నిల్చొని అక్కడినుంచి కదలటంలేదు దాని దిగువనుంచి ఒక ప్రవాహం పోతున్నది కదిలితే కాళ్ళకెక్కడ తడి అవుతుందోనని దాని భయం.

"మీకు నన్ను సాయపడమంటారా?" అని అడిగింది ఆ ఇసుకను ఆ కర్రల వంతెన "మీరు పాపం అవతలికి పోలేకుండావున్నారు" అనన్నది సానునయంగా.

"అవును మీ రన్నట్టు మా బలం పెద్దదే. ఎంత ప్రయత్నించినా మా అందరి తలలూ కలవలేదు. ఆ గాడ్పు మమ్మల్ని ఎక్కడికక్కడ ఊది పారెయ్య మొదలు పెట్టింది ఆ దెబ్బతో మేము ఇలా ఒక దారైన చెల్లాచెదరై నాము"

"మరి ఏం చెయ్యాలబ్బా, మీ పరిస్థితి హృదయ విదారకంగా ఉన్నదే" అనన్నాడు మానవుడు మరి కొంత సేపాగి మానవుడు అడిగాడు, "మీరు ఎడారిలో ఏదైనా తోటలు పెంచటానికి ప్రయత్నించారా?" అని.

ఇసుక: "ఉహూం"

"మీరు అక్కడ ఏదైనా ఇండ్లు కట్టటానికి ప్రయత్నించారా?"

"ఉహూ..."

"కనీసం అక్కడ ఏదన్నా లోహం దొరుకుతుందేమో వెతికారా?"

"అటువంటి ప్రయత్నం ఏదీ మేము యింతవరకూ చెయ్యలేదు."

మానవుడు అన్నాడు "అ, మీపరిస్థితియూ ఇప్పుడు నాకు అర్థమైంది. అంతా కలిసి సాధించవలసిన దేమిటో మీరు ఇంతవరకూ ఒక నిర్ణయానికి రాలేదు!"

ఆ తరువాత మానవుడితో పాటు ఇసుక ఎడారికి తిరిగి వచ్చింది. కొన్ని ఇసుక రేణువులు ఇండ్లు కట్టి మొగలు పెట్టాయి. కొన్ని తోటలు పెంచాయి. కొన్ని లోహాన్ని వెలికి తీసుకురావటానికి పూనుకున్నాయి. ప్రతి ఇసుక రేణువూ దానికి అభిమతమైన పని ఏదో ఒకటి దొరకి మొదలు పెట్టింది. ఎడారి స్వరూపమే మారిపోతున్నది.

ఇప్పుడు ఇసుక రేణువులన్నీ ఒక్కటైనవన్న సంగతి తెలుసుకున్నది గాడ్పు ఇంక అది ఆ ఎడారికి స్వస్తి చెప్పి మరోచోటికి వెళ్ళిపోయింది తల దాచుకోవటానికి.

అక్కడైతేమటుకు ఎంత కాలం వుండగలుగుతుంది? ఆ ఎడారిలో ఇసుక రేణువులు ఉంటేనా మరి? ఆ ఇసుక రేణువులూ ప్రతి పనినీ అవలీలగా చెయ్యగలిగిన మనిషి-బలశాలిని తమకు అండగా తెచ్చుకుని తీర్తాయి గాడ్పును ఎక్కడనూ విచ్చలవిడిగా విహరించనివ్వరు.

మడగాస్కర్ అధ్యక్షుడు [illegible] ఏప్రిల్ 4న ఢిల్లీలో [illegible] ఆగుతారు.

* * *

అణు యుద్ధమే జరిగితే కోటిమందిని వారి ఇళ్ళనుండి ఖాళీచేయించడానికి బ్రిటన్ పన్నాగాలు వేసింది

చిత్రజగత్తు

తాత్వికదృష్టి-శాస్త్రజ్ఞానమూ

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవుడు మానసిక పరిణామాన్ని సాధించే కృషిలో తన మేధోశక్తినంతా వినియోగించి, సహజే జగత్తువెనక వున్న పడకుండాఉండే నిగూఢ రహస్యాలను తరచి సత్యాన్ని భావన చెయ్యటానికి కృషిచేశాడు. ఈ కృషి ఫలితంగా తత్త్వజ్ఞానం వెలువడింది ఈ పనిని మన ఋషులు చేశారు. గ్రీసు తత్వవేత్తలు చేశారు. ఏనాడో వారు కనిపెట్టిన సత్యాలను ఈ నాడు శాస్త్రం ఋజువు చేస్తుంటే, మనకు ఆశ్చర్యంగా ఉంటుంది. ఉదాహరణకు ఈ నాటి అణువిజ్ఞానశోధనలు మొదలైనవి అద్వైతాన్ని నిరూపిస్తున్నాయి.

శాస్త్రం ద్వారా కొన్ని తాత్విక విషయాలు నిరూపణ కావటమేగాక, మరికొన్ని తాత్విక విషయాలు కొత్తగా మనకు లభిస్తున్నాయి అందరు శాస్త్రవేత్తలూ ఎరిగిన ఈ విషయాలు చూడండి:

జ్ఞానేంద్రియాలద్వారా మనం ఈ జగత్తును గురించి తెలుసుకో గలిగినది చాలా పరిమితమైనది అతి సూక్ష్మతరంగాలతో కూడిన గామా కిరణాలు మొదలుకొని అనేక వందల మీటర్ల నిడివిగల తరంగాలతో కూడిన రేడియో తరంగాల దాకా సృష్టిలో ఉంటే, మనం కంటితో చూస్తున్నది "పంచరంగులు" గల తరంగాలు మాత్రమే. ఈ రంగులైనా కళ్లు సృష్టించే భ్రమత్వ ఆతరంగాలకు సహజంగా ఉండే స్వభావం కాదు

కళ్లు చూడలేని కాంతితరంగాలున్నట్టే, చెవి వినలేని ధ్వనితరంగాలున్నాయి. "నాదం" కూడా చెవి సృష్టించే భ్రమే. ఇదే విధంగా స్పర్శ రస గంధ జ్ఞానాలు రకరకాల భ్రమలని ఋజువు చేయవచ్చు.

ఇంకొక ఉదాహరణ తీసుకుందాం. భౌతికవాదం ఉన్నది. భౌతిక వాదులు జడులనీ వాళ్లు ప్రత్యక్ష పదార్థాన్ని అధిగమించి వెళ్లలేరనీ భావవాదులు అతీతమైనది పదార్థానికి ఉనికి లేదని భావిక వాదులు అంటారు. కాని మనకు నిజానికి పదార్థంఏదిటో తెలియదు. అసలు పదార్థమంటూ ఉన్నట్టు కూడా మనం ఋజువు చెయ్యలేమంటే కొందరు ఆశ్చర్యపడవచ్చు. కాని ఇది నిజం ఎందు చేతనంటే మనం పదార్థం గురించి ఏమి తెలుసుకుంటున్నా, అజ్ఞానానికి ఆధారం పదార్థం వెంటఉంటున్న శక్తి మాత్రమే. సూర్యుడూ, నక్షత్రాలూ ప్రకాశించి కాంతి తరంగాలను మన వరకు పంపుతున్నాయి కనక మనకు వాటి ఉనికి తెలుస్తున్నది చంద్రుడూ, గ్రహాలూ, స్వయం ప్రకాశంలుగాని ఇతర వస్తువులూ తమ పైనపడే కాంతి కిరణాలలో కొన్నిటిని ప్రతిఫలించటం చేత ఆ వస్తువుల ఆకారమూ, రంగూ మనకు తెలుస్తున్నాయి ధ్వనిశక్తి, రసాయనశక్తి మొదలైనవాటి సహాయంతో మనం భౌతిక ప్రపంచం గురించి జ్ఞానం సంపాదిస్తున్నాం. పదార్థాలకు బరువు అనేది కూడా గురుత్వాకర్షణశక్తి ద్వారా కలుగుతున్నది

జీవశాస్త్రం విషయం తీసుకున్నట్టయితే పరిస్థితి ఇంకా అయోమయంగా కనిపిస్తుంది. ఒక్క సూక్ష్మ జీవకణంలో లక్ష పదార్థాల దాకా ఉన్నాయనీ అకారబ్రహ్మాండమైన ఫ్యాక్టరీలాటి వనీ చెబుతున్నారు ప్రాణియొక్క శరీరంలో ఈ జీవకణాలు కోటాను కోట్ల సంఖ్యలో ఉన్నాయి ప్రాణి నశించే లోపుగా ఈ జీవకణాలు అనేక లక్షల తరాలు జీవిస్తాయి వాటి జగత్తు ఆ ప్రాణి యొక్క శరీరానికి పరిమితమై ఉంటుంది వాటి ప్రాణానికి ఆ ప్రాణే అవాఙ్మానసగోచరుడైన ఈశ్వరుడు!

ఏ జీవకణంగాని ఏ విధంగా తన సంతతిని సృష్టించుకుంటుంది అనేది మనకు తెలీదు ఒక్క జీవకణం నుంచి ఒక మనిషి-ఒక ఏనుగు-ఒక తిమింగలం ఒక మర్రిచెట్టు ఎట్లా ఉద్భవించేదీ మనకు తెలియదు. ఒక సోవియట్ శాస్త్రవేత్త అన్నట్టు జీవరాసులలో జరిగే ప్రక్రియలను గురించి పరిశోధన జరిగినంతగా ఆ ప్రక్రియలు జరిగేవిధానాలను గురించిన పరిజ్ఞానం వుండటంలేదు. ఎంత పరిశోధనలు జరిగినా చివరకు జీవశాస్త్రంకూడా శాఖ్చాచేసి చివరకు "తత్వం"లో పడిపోతే పోవచ్చు.

ఇంతా అనుకున్నప్పటికీ తత్వజ్ఞానం నిరుపయోగమనీ, శాస్త్రజ్ఞానమే ఉపయుక్తమనీ ప్రతివారూ గ్రహించాలి. జ్ఞానేంద్రియాలకు కొన్ని "భ్రమ"లు కలిగించే శక్తి లేకపోతే, మనకు ఏ విధమైన జ్ఞానమూ, తర్కజ్ఞానం కూడాఉండేది కాదేమో ప్రపంచం మిథ్య కావచ్చు; కాని ఈ మిథ్యా ప్రపంచం

(మిగతా 6 వ పేజీలో)

'నూర్పిడి కళ్లెం'

తూర్పు చైనాకు చెందిన షాంటుంగ్ లో బాగా వ్యాప్తిలో ఉన్న పేపర్ - కట్ కళ.

శుద్ధమైన ఆయుర్వేద మందుల కొరకు నమ్మకముంచి ఆధారపడతగినది

సాధనా ఔషధాలయ
ఢక్కా
(ఇండియా అంతటా బ్రాంచీలు కలవు)
36, సాధనా ఔషధాలయరోడ్
సాధనా నగర్, కలకత్తా - 48



శుద్ధమైన ఆయుర్వేద ఔషధముల సంస్థలలో మిక్కిలి పెద్దది

కలకత్తా మేనేజరు: డా॥ నగేష్‌చంద్రఘోష్, యం. బి. బియస్ కలకత్తా ఆయుర్వేదాచార్య)

ఆంధ్రప్రదేశ్ లో సోల్ ఏజెంటు: శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీమార్ట్, రేపల్లె
బ్రాంచీలు 595 పత్తర్‌ఘట్టి పతంగి బిల్డింగ్ సిద్దంబర్‌బజార్, హైదరాబాద్.
10/19 రాంగోపాల్ స్ట్రీట్ - విజయవాడ - 1

సీరియల్:

విశ్వకవి రవీంద్రుడు

(జీవిత చరిత్ర)

'ఫాల్గుణి' చిత్రమైన నాటిక. ఇందులో పుష్ప దేవతలు, దక్షిణ పవనము, వసంతము యగ్నయము(?), సౌందర్యము పాత్రలు. శిశిరము ముసలి వాని రూపమున వచ్చును. ఆ ముసలి వానిని పట్టుకొనవలెనని బాలురు ప్రయత్నించి అతని తలపాగా లాగుదురు. వెంటనే వసంతము ప్రత్యక్షమగును. ఈ నాటకము బాలలకు మిక్కిలి వినోద కరమైనది

'ప్రకృతిర్ ప్రతిశోధ్' ప్రపంచమును పరిత్యజించిన సన్యాసి కథ. ఐహిక బంధములను త్రెంచుకొని ప్రకృతిపై విజయము సాధింపవలెనని సన్యాసి నిశ్చయించుకొనెను. కాని ఒక బాలిక వలన చివరకాతడు జగత్తు అంతయు ఆనందకరమని గ్రహించెను. తాను సన్యాసి కానని, మానవులలో ఒకడనని ఆతడనెను. వైరాగ్య సాధనతో ముక్తిపొందుట తన ధ్యేయము కాదని రవి ఈ నాటకము ద్వారా వ్యక్తము చేసినాడు

'మాలిని' అను నాటిక బౌద్ధ ధర్మ ధర్మమును చాటునది. మాలిని ఒక రాజకుమార్తె. ఆమె బౌద్ధమత ప్రభావమునకు దీక్ష వహించెను. కాని బ్రాహ్మణులామెను వ్యతిరేకించిరి. ప్రజలు మాలిని పక్షమునుండుటచే వారేమియూ చేయజాలక పోయిరి. వారికి నాయకుడైన క్షేమంకరుడు పరరాజ్యమునకు పోయి అచటి నుండి సైన్యముతో వచ్చును. కాని బందీయగును. అందు తాను చేసినది తప్పని అంగీకరించడు. రాజు ఆగ్రహోద్రేకుడై అతనిని శిక్షింపబోగా మాలిని అడ్డుపడి అతనిని క్షమించి వదలి వేయమని కోరుటతో నాటకము సమాప్తమగును.

'చిరకుమార సభ' అను నాటకము చక్కని ప్రహసనము. ఇది రంగాలు ప్రజలకు సుపరిచితమైనది. దీనిలో కావలసిన మగదళ్ళతో ఆడు సరసములు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించును

రవీంద్రుని ఇతర నాటికలలో 'విదాయ్ అభిశాప్' (కచదేవయాని), 'విసర్జన్', 'శారదోత్సవ్', 'రాజా', 'ముక్తధార', 'నటీర్ పూజ' ముఖ్యమైనవి. ఇవికూడ పలుమార్లు దేశమంతటనూ ప్రదర్శింపబడినవి. రవీంద్రుడు బెంగాలు నాటక రంగమునకు, భారత నాటక వ్యక్తికి ఎనలేని సేవ చేసెను.

నవలాకారుడు

రవీంద్రుడు విఖ్యాత నవలాకారుడు. అతడు తన నవలలో వంగభూమిలోని సాంఘిక పరిస్థితులను చిత్రించి ధ్వని ప్రాణము తన ఆశయములను వెల్లడించియున్నాడు

రవి నవలలో 'గోరా' ఒక ఉద్గ్రంథము వంటిది. ఇందలి కథానాయకుడు గోరా. అతడు హిందువు కాడు భారతీయుడూ కాడు. కాని ఆ సంగతి అతనికి తెలియదు. భారత దేశములో సిపాయీల తిరుగుబాటు జరిగినప్పుడు ఒక ఐరిష్ సైనికుని భార్య నిండు చూలాలుగా నుండెను. ఆమె ఒక హిందువు గృహములో ప్రసవించి గోరాను కని చనిపోయెను. ఆ హిందువు పేరు కృష్ణదయాళ్. అతడు, అతని భార్య ఆనందమోయి గోరాను పెంచి పెద్దవానిని చేసిరి. గోరా కట్టు హిందూమతియున్న అధికమైన భక్తి, పురాతన హిందూమతమును నిలబెట్టుటకై అతడెన్నియో ఉద్యమములలో చేరి పెక్కు ప్రయత్నములు చేయుచుండెను. సుచరిత అను అమ్మాయితో అతనికి పరిచయమేర్పడెను. కాని ఆమె తల్లిదండ్రులు బ్రహ్మసమాజమతమువారు. ఆ కారణముగా అతడామెను ప్రేమించలేక పోయెను. ఒక మారు ఆంగ్లేయులను విమర్శించినందులకై గోరాకు కారాగారవాస శిక్ష విధింపబడెను. కారాగారమునుండి విముక్తుడైన పిదప గోరా తన పాత అభిప్రాయముల ననుసరించి శుద్ధి, ప్రాయశ్చిత్తము తలపెట్టెను. అంతలో తండ్రి జబ్బుగానున్నట్టు వర్తమాన మందెను. గోరా వెంటనే తండ్రివద్దకు వెళ్లెను. అతడు [illegible] తెలుసుకొని, అతడి జన్మవృత్తాంతమును తెలిపి శాస్త్రములను, మూఢవిశ్వాసములను విసర్జించినాడు. సర్వజనులను ప్రేమించవలెనని హితవు చెప్పెను గోరాకు జ్ఞానోదయము కలిగి మత ద్వేషము తన ఇలవియు(?), భారతీయులందరు తన సోదరులనియు తెలిసికొనెను. రవి ఈ నవలలో భారత సంస్కృతి ఔన్నత్యమును, భారత మాత విశాల హృదయమును చాటెను. మతములు వేరైనను అందరు సహజీవనము చేయవలెనని దేశీయులకు హితవు చెప్పెను

నౌకాడుబి (పడవమునక) మరొక చక్కని నవల. ఇందులో రమేష్ అనునతడు విద్యావంతుడైన యువకుడు. అతడొక అమ్మాయిని ప్రేమించెను. కాని తండ్రి నిర్ణయించిన మరొక బాలికతో అతనికి పెండ్లియాయెను. పెండ్లివారు ఇంటికి తిరిగి వచ్చుచుండగా తుఫాను వచ్చి పడవ మునిగి పోయెను. తుఫాను బీభత్సము తగ్గిన తరువాత రమేష్ తన ప్రక్కన పడియున్న బాలిక తన భార్యయే యనుకొనెను. అతడామెను అంతకు ముందు సరిగా చూడలేదు. కాని తరువాత ఆమె మాటలనుబట్టి ఆమె తన భార్య కాదని తెలిసికొనెను. అతని భార్య తుఫానులో ఏమైయినదో తెలియదు. ఈ అమ్మాయి పేరు కమల. ఈమె భర్త నళినాక్షుడని రమేష్ తెలిసికొనెను కాని యథార్థము చెప్పిన ఆమె దుఃఖితురాలగునని, రమేష్ కమలను ఒక పాఠశాలలో చేర్పించి ఆమె భర్త కొరకు వెదకుచుండెను. చివరకు కమల నళినాక్షుని కలిసికొనెను. అతడామెను భార్యగా స్వీకరించెను. రమేష్ తన కర్తవ్యము పూర్తి చేసి పిమ్మట తాను ప్రేమించిన [illegible] వద్దకు పోవును. [illegible] ఈ నవలలో ఉమేశ్ అను బాలుని పాత్ర చదువరులను నవ్వించును.

రవీంద్రుడు ఘరేబైరే (ఇంటా-బైటా) అను నవలను ఒక క్రొత్త ప్రక్రియతో రచించెను. ఇందులో నిఖిల్ విమల, సందీప్ తమ తమ వృత్తాంతమును చెప్పుదురు. అనగా మూడే పాత్రలు. నిఖిల్ చెప్పిన కథ, విమల చెప్పిన కథ, సందీప్ చెప్పిన కథ — ఈ విధముగా నవలలోని కథాకథనము సాగును. ముగురు తమ తమ దృక్పథములను, మనోభావములను విశదీకరింతురు. భారత స్వాతంత్ర్యోద్యమములో స్వదేశీ ఉద్యమము నాటి కథ యిది. నిఖిల్ శ్రీమంతుడు. విమల అతని భార్య. ఇంటి వెలుపలికి ఆమెను బైటి ప్రపంచమును చూడమని ప్రోత్సహించెను

శ్రీ డి. రామలింగం

ఆ తరుణంలో స్వదేశీ ఉద్యమము మొదలయ్యెను. నిఖిల్ స్నేహితుడు సందీప్. సందీప్ వారింటికివచ్చి స్వదేశీ ఉద్యమమును గూర్చి వారికి చెప్పుచుండును. విమలను చూచి ఆకర్షితుడై వారింట ఎక్కువ కాలముండెను. విమల సందీప్ కు కొంత సన్నిహితురాలయ్యెను. నిఖిల్ కది యిష్టములేదు. నిఖిల్ వదినెగారు విమలను దారికితెచ్చుటకు యత్నించెను కాని విమల లక్ష్యపెట్టదు. భర్త యిష్టమునకు వ్యతిరేకముగా ఆమె స్వదేశీ ఉద్యమములో పాల్గొనును. చివరకు తన పరిస్థితిని గమనించుకొని [illegible]కొనును. కాని నిఖిల్ ఆమెను ఓదార్చి శాంతపరచును. తిరిగి వారిద్దరి అనుకూల దాంపత్యమయ్యెను. ఈ నవల మనకు స్వదేశీ ఉద్యమము నాటి స్థితిగతులను చక్కగా చిత్రించినది.

రవీంద్రుడింకను 'చార్ అధ్యాయ్' (నాలుగు అధ్యాయములు), '[illegible]', 'శేషేర్ కవిత' (శేష కవిత), 'మాలంచా' (పూదోట), 'చోఖేర్ బాలి' (కంటి నలుసు) మొదలగు మొత్తం పన్నెండు నవలలు రచించెను

కథానికా రచయిత

నేడు మనము పత్రికల్లో కథలు చదువుచున్నాము కదా వీనిని కథానికలనియు, చిన్నకథ లనియు అందురు. ఇట్టి కథలు వ్రాయుటలో రవి సిద్ధహస్తుడు. కొందరు విమర్శకులు రవి కవిత్వముకన్న ఆయన రచించిన కథానికలే గొప్పవని అందురు. రవికి బాల్యము నుండియు కథలన్న మిక్కిలి యిష్టము. అతడు బాల్యమున ఇంటిలో పెద్దవారు చెప్పగా ఎన్నో కథలు వినియుండెను కదా. పెరిగి పెద్దవాడై రచయితయైనాక అతడు 'అనగనగా ఒక రాజు' అను కథ మొదలు తీరుతీరుల కథలెన్నో రచించెను. రవి పిల్లల మనస్తత్వమును, వారి చేష్టలను తన కథలలో అద్భుతముగా చిత్రించెను. అంతేగాక సమాజములోని దీనులను, ఉపేక్షింపబడిన వారిని తన కథలలో పాత్రలుగ స్వీకరించెను.

రవీంద్రుని కథానికలలో 'కాబూలీవాలా' సర్వోత్తమమైనది. రహమాన్ అను కాబూలీ సాయిబు తన దేశము నుండి కలకత్తాకు వచ్చి అచట ఇల్లిల్లు తిరిగి పండ్ల వ్యాపారము చేసుకొనుచు జీవించెడివాడు. అతనికి ఒక బెంగాలీ కుటుంబములోని, మినీ అను పసి బాలికతో పరిచయమేర్పడెను. అతడా బాలికకు పండ్లిచ్చి, డబ్బులిచ్చి ఆమెతో ఆటలాడుచు పరిహాసమాడెడి వాడు. అతడొకనాడు మినీని 'నీవు అత్తవారింటికి ఎప్పుడు వెళ్ళెదవు?' అని యడిగెను. అత్తవారిల్లన్న పాపమా బాలికకేమి తెలియును! 'నీవటికి వెళ్ళుచున్నావా?' అని ఆమె ఎదురు ప్రశ్న వేసెను. కాబూలీవారి వాడుకలో అత్తవారిల్లన్న, రెండర్థములు కలవు. ఒకటి నిజముగా అత్తవారిల్లు రెండవ అర్థము జైలు

ఒకరోజున కాబూలీ సాయిబు ఏదో నేరములో చిక్కుకొనెను. పోలీసు లాతనిని నిర్బంధించి తీసుకొని పోవుచుండిరి. మినీ అతనిని చూచి 'కాబూలీవాలా అత్తవారింటికి పోవుచున్నావా?' అని యడిగెను. అతడవ్వెను.

రహమాన్ కొన్నేండ్లు కారాగార వాస శిక్ష అనుభవించి నేరుగా మినీ యింటికే చేరెను. సరిగా ఆ రోజుననే మినీ పెండ్లి జరుగుచుండెను. మినీ తండ్రి బైటికి వచ్చి రహమాన్ తో ఆ రోజు అతడెవరిని చూడ వీలుపడదనెను. రహమాన్ తాను తెచ్చిన పండ్లను ఆయనకిచ్చి వాటిని మినీకివ్వమనెను. ఆయన వాటికి డబ్బివ్వబోయెను. రహమాన్ ఆ డబ్బు తీసుకొనక తన దేశములో అంతటి కుమార్తె తనకును కలదని చెప్పి ఆమె చేతి ముద్రగల కాగితమును తీసి చూపెను. రహమాన్ కూడ తన వలెనే పిల్లలున్న తండ్రియే గదా యని మినీ తండ్రి గ్రహించి వధువగు మినీని బైటికి తీసుకువచ్చి అతనికి చూపెను. అతడామెను చూచి తన కూతురుస్మృతులలో [illegible] 'అమ్మా, అత్తవారింటికి పోవుచున్నావా?' అని యడిగెను. మినీ సిగ్గుపడెను. మినీ తండ్రి రహమాన్ స్థితికి జాలిపడి అతనికి కొంత డబ్బిచ్చుచు "రహమాన్ నీ దేశమునకు పోయి నీ కూతురుని చూడుకొమ్ము" అనెను. ఈ కథ ప్రపంచములోని ఎన్నో భాషలలోనికి అనువదింపబడినది. దీనిని సిస్టర్ నివేదిత అను ఆంగ్లవనిత ఇంగ్లీషు భాషలోనికి అనువదించెను. ఇది వలన చిత్రముగ కూడ తీయబడినది.

అట్లే 'బాలుని పునరాగమనము' చక్కని కథ. రయ్ చరణ్ అనునతడు మేజిస్ట్రేటు గారియింట సేవకుడు. అతడు విశ్వాసపాత్రుడు. ఒకనాడతడు మేజిస్ట్రేటు గారి ఏకైక కుమారుడగు బాలుని పద్మానది ఒడ్డుకు తీసుకొని పోయి ఆడించుచుండెను. ఆ బాలుడు దాపునున్న కదంబ పుష్పములు కావలెననెను. రాయ్ చరణ్ వానిని తీసుకొని వచ్చుసరికి బాలుడు లేడు. ఎంత వెదకినను అతడు కన్పించలేదు. చివరకు రాయ్ చరణ్ ఇంటికి వెళ్ళి జరిగిన సంగతి చెప్పెను. మేజిస్ట్రేటు దంపతులు అతని మాట నమ్మలేదు. అతడే తమ బాలుని అపహరించెనని శంకించి అతనిని పనినుంచి తొలగించిరి. చేయునది యేమియులేక రాయ్ చరణ్ స్వగ్రామమునకు వెళ్ళెను. అచట కొన్నాళ్ళకు అతనికొక కుమారుడు కలిగెను. ఆ బాలుడు రూపురేఖలలో, మాటలలో మునుపటి మేజిస్ట్రేటు గారి బాబు వలెనే యుండెను. రాయ్ చరణ్ ఆ పసి వానిని తన కుమారుని వలెగాక తన యజమాని కొడుకు వలెనే పెంచి కొంతకాలమునకు మేజిస్ట్రేటు గారికి అప్పగించెను. అయినను వారతనిని తిరిగి పనిలోనికి తీసుకొనలేదు. రాయ్ చరణ్ ఎచటికో వెళ్ళిపోయెను. [illegible] తరువాత మేజిస్ట్రేటు రాయ్ చరణ్ కు కొంతడబ్బు పంపెను. కాని అది అతనికి తిరిగివచ్చెను. ఆ గ్రామములో రాయ్ చరణ్ అను పేరుగలవ్యక్తి ఎవరూ లేరట. ఇది హృదయములను కలచివేయు కథ.

(సశేషం)



లైట్ అండ్ షేడ్ వారి

సంజోగ్

(సంయోగము)

అనురాగంలో మునిగిపోయిన నూతన యువదంపతులకు కలిగే వియోగం మానసికంగా ఎంతో సంక్షోభాన్ని కలిగిస్తుంది. అలాగే భార్య చనిపోయిందన్న నమ్మకంతో తన భర్త మరో వివాహం చేసుకొంటుండగా ఆ యువతి పడే మనస్సంక్షోభమూ తక్కువైంది కాదు. ఈ మనస్సంక్షోభాల చిత్రమే లైట్ అండ్ షేడ్ వారి "సంజోగ్". త్వరలో విజయవాడ శ్రీనివాస మహల్ లో విడుదలకానున్న ఈ చిత్రాన్ని, మాంగతి సినిమాలో పత్రికా ప్రతినిధులకు 30న ప్రదర్శించారు.

లాలి (అనితాగుహ) శ్యాం (ప్రదీప్ కుమార్)లు ఆ పల్లెటూరులో చిన్నప్పటినుండి చిలకా గోరింకలుగా కలిసి పెరిగారు. శ్యాం పెద్దవాడయ్యాడు. వారి తల్లిదండ్రులు వారికి వివాహం చేశారు. ఒక కుమారుడు కూడా కలిగాడు. కాని ప్రసవించిన లాలీ నిశ్చేతన స్థితిని మరణంగా భావించిన శ్యాం దుఃఖ సముద్రంలో మునిగాడు. చిన్నప్పటినుండి కలలుకూడా బొంబాయి వెళ్ళాలని తాననుకొంటున్న వాంఛ బలీయమై అప్పటికి [illegible] బొంబాయి వెళ్ళాడు.

అక్కడ సేఠ్ గిరిధరలాల్ అనే [illegible] పరిచయం స్నేహం కుదిరింది. ప్రమాదం నుండి అతని కుమార్తె రూపా (శుభాషిణి)ను కాపాడటంతో ఆమె మనస్సును ఆకర్షించాడు. కాని శ్యాం లాలీని మరువలేదు. అతని మనస్సు క్షోభం ఏమీ తగ్గలేదు. ఒక రోజు లాలీ కుమారుడు మున్నా, (బాబూ) కూడా రైల్లో బొంబాయికి పారిపోయాడు.

వీడిని వెతుకుతూ లాలీ కూడా బొంబాయికి చేరి మున్నాను కనుగొనింది. శ్యాం యింట్లోనే వంటపనికి కుదిరింది. రూపా శ్యాంలకు వివాహం జరుగుతోంది శ్యాంను గుర్తించి కూడా తాను అడ్డురాకూడదని లాలీ అనుకొన్నది. అందుకే ఆ పెండ్లి బిడ్డ ముసుగు వేసుకొని, స్వభావంతో రూపాను పెండ్లిమంటపానికి తెచ్చింది. ఏడుస్తున్న లీలి ముసుగును ముని లాగి వేసాడు. మార్పు వధువుతో అగ్నిప్రదక్షిణం చేస్తున్న శ్యాం లాలీని వెంటనే గుర్తించాడు. శ్యాం లాలీని భార్యగా రూపా కూడా సభ్యాగతంతో స్వీకరించింది ఈ విధంగా ఈ ప్రేమికుల మిథునానికి సంజోగం ("సంజోగ్") సిద్ధించింది.

ప్రధాన పాత్రధారులుగా ప్రదీప్ కుమార్, అనితాగుహా, శుభాషిణీ నటన బాగుంది. కథ మంచిగా సాగి సట్టుంది. ప్రొడ్యూసర్ గిరిధర్ లాల్ [illegible] సందర్భం కల్పించి ఒకటి రెండు ప్రశ్నలను ప్రవేశపెట్టి [illegible] మరింత బాగుండేది. సంగీతం బాగుంది

ఇంకా రాజ్ మెహ్రా, లీలామిశ్రా, కుందన్, అమీంలీ, బలరాం మున్నగువారు నటించారు

కథ, స్క్రీన్ ప్లే: ధ్రువ్ ఛటర్జీ సంభాషణలు: [illegible]; పాటలు: రాజేంద్ర కిషన్; సంగీతం: మదన్ మోహన్; దర్శకత్వం: ప్రమోద్ చక్రవర్తి; [illegible].

నిర్మాత: ఓంప్రకాశ్

బి ఎ ఎస్. వారి 'భీష్మ'లో భీష్ముడుగా శ్రీ ఎన్ టి. రామారావు

వాసు ఫిల్మ్సువారి

ఝూలా

జీవితం సుఖంకానీ, కష్టసుఖాల మధ్య [illegible] ఈ సాంఘిక కథాగ్రంథానికి వాసు ఫిల్మ్సువారు "ఝూలా" అనే పేరు పెట్టారు. కొంతకాలం "కాంతి" (తెలుగు) చిత్రాన్ని పోలిన ఈ చిత్రం తెలుగువారికి అంత కొత్తదేమీ కాదు.

సుందర్ లాల్ (మన్ మోహన్ కృష్ణ) ఉత్తమ శీల పోలీస్ హెడ్ కానిస్టేబుల్. ఆ వూళ్లో దొంగల ముఠానాయకుడు ప్యారేలాల్ (ప్రాణ్) సుందర్ లాల్ వల్ల తన ఆటలు సాగవని అతనిపై యుక్తిగా ఒక దొంగతనాన్ని మోపాడు. సుందర్ లాల్ జైలుపాలు కావటంతో అతని భార్య లక్ష్మి (సులోచన), కుమారుడు [illegible] నిలువనీడ పోయింది

పిల్లలులేని జడ్జి దంపతులు, అరుణ్ ను పెంపకానికి తీసుకొంటూ తన పునికి [illegible] భావించి లక్ష్మి [illegible] వెళ్ళిపోయింది. ధర్మరాజ్ పోలీసుల చేతిలో పట్టుబడి తాను వంచించి తెచ్చిన కొన్ని నగలను, [illegible] డబ్బుతో బర్మాకు పారిపోయాడు. పోయేటప్పుడు [illegible] సుశీల అనే చిన్న పాప సుమతిని లక్ష్మి చేతులో పెట్టి కన్ను మూసింది. నిర్దోషిగా విడుదలయిన సుందర లాల్ ఇన్స్పెక్టరయ్యాడు. కాని సుమతిని చూచి లక్ష్మిని శంకించాడు

అరుణ్ (సునీల్ దత్) ఎం బి. బి ఎస్. పాసయ్యాడు. సుమతి, అరుణ్ డాక్టరుగా నియమించబడిన ఆస్పత్రిలో నర్సు. విద్యార్థి దశనుండి సుమతీ అరుణ్ లను అనురాగబంధం బంధిస్తున్నాయి. సుమతి పుట్టుక కళంకితమని జడ్జి దంపతులు ఈ వివాహానికి ఒప్పుకోలేదు

బర్మా నుంచి 20 ఏళ్ళ తరువాత స్వదేశం వచ్చిన ధర్మరాజ్ లో చాలా మార్పు వచ్చింది. [illegible] సుమతిని మాత్రం కనుకున్నాడు

క్లయిమాక్సులో సుమతి ఎవరిదో తెలియగానే సుమతి అరుణ్ ల వివాహం, ధర్మరాజ్ ల అరెస్టుతో కథ సమాప్తి

సునీల్ దత్, వైజయంతీమాలలు మంచి దళాలిగా, ధీటిగా నటించారు కాని, వైజయంతీమాలనుండి ప్రేక్షకులాశించే నృత్య సన్నివేశాలు లేకపోవటం లోటుగానే వుంది. ఇంత ప్రసిద్ధమైన తారకు ఏదో సందర్భం కల్పించి ఆమె నృత్య పాండిత్యాన్ని దర్శకుడు ఉపయోగించుకోలేదో [illegible]. [illegible] మంగేష్కర్, మహమ్మద్ రఫీ, ముకేష్, [illegible] పాటలు [illegible] చెప్పక్కరలేదు. టుక్ టుక్ కి నిమిషానికో, [illegible] కొద్ది సేపూ బలే నవ్వించింది [illegible] హిందీ చిత్రాలకు వలెనే ఫొటోగ్రఫీ కన్నుల పండుగగా వుంది

ఇంకా రాజేంద్రనాథ్, అచలా సచ్ దేవ్, కుంకుమ్ ధావార్(?), రాజ్ మెహ్రా, లీలా మిశ్రా మొదలగువారు కూడా నటించారు.

సంభాషణలు, పాటలు: రాజేంద్ర కిషన్, సంగీతం: సలీల్ చౌధురి; నిర్మాత: వాసుదేవ మీనన్; దర్శకత్వం: కె. శంకర్, విడుదల: విజయ.

గాయం తగిలిన కాంట్రాక్టరు

వెస్టిండీస్ పర్యటనలో, వెస్టిండీస్ ఫాస్టు బౌలర్ గ్రిఫిత్ బౌల్ చేసినప్పుడు, భారత క్రికెట్ జట్టు కెప్టెన్ నారీ కాంట్రాక్టరుకు తలకు గాయం తగిలింది. అంపైర్లు అతన్ని ఆటస్థలంనుండి తీసుకువెళ్తున్న దృశ్యం. రెండు శస్త్ర చికిత్సల తర్వాత, కాంట్రాక్టరు ఇప్పుడు కోలుకొన్నాడు.

గుత్త పెట్టుబడుల పెరుగుదల

(5వ పేజీ తరువాయి)

ధనిక రైతులపై ప్రధానంగా ఆధారపడి, ఆహారోత్పత్తిని పెంచడం.

ప్రభుత్వ మనుసరించిన విధానాల వాస్తవ ఫలితం ఇది: ఇంతముందు దేశమంతటా భూ సంస్కరణలను ప్రభుత్వం అమలు జరిపినా సామాన్య రైతు ప్రజానీకానికి కలిగిన ప్రయోజనం శూన్యం. మొత్తం రైతు కుటుంబాల్లో 82 శాతం మంది మొత్తం వ్యవసాయక భూమిలో 27 శాతాన్ని మాత్రమే కలిగివున్నారు, 2.4% శాతం మంది ఏమో 28 శాతం భూమిని కల్గివున్నారు. చాల ప్రాంతాల్లో జరిగిన మార్పు [illegible] మిగులు భూములు [illegible] పై వర్గానికి చెందినవి [illegible] వున్న భూమిలో మాత్రమే అధికోత్పత్తిలో చాలభాగం జరిగింది

వ్యవసాయ కార్మిక కుటుంబాల సంఖ్య 7 కోట్లు; వారి పరిస్థితి దారుణం, జాతీయాదాయంలో వారికందాల్సిన వాటా తక్కువ. వారి పరిస్థితి మెరుగుపడటానికి బదులు, "దిగజారిపోయింది" అని ఇటీవల జరిగిన పరిశీలనలు తెలుపుతున్నాయి

కాని, కొదిమంది చేతుల్లో సంపద కేంద్రీకరణ బ్రహ్మాండంగా పెరుగుతూండడం ఇటీవలి సంవత్సరాల్లో కొట్టవచ్చినట్లు కనిపించే లక్షణం. భారత పారిశ్రామికాభివృద్ధితో పాటుగా, గుత్త పెట్టుబడి ధోరణులూ, వైఖరులూ పెరిగాయి. అవి పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రత్యేక లక్షణం

ద్వితీయ ప్రణాళికా కాలంలో లాభాలు 68 శాతం పైచిలుకు పెరిగాయి. ఈ లాభాల్లో చాలభాగం కొద్దిమంది కుబేరులకు దక్కింది. అన్ని కంపెనీల్లోనూ చెల్లించిన మొత్తం పెట్టుబడిలో, 68 శాతం చిలుకు పెట్టుబడిపై 10 మంది వాణిజ్య కుటుంబాలు మాత్రమే ఆధిపత్యం వహిస్తున్నట్లు అంచనా వేయబడింది.

గుత్త పెట్టుబడుల పెరుగుదల

బ్యాంకింగ్ రంగంలో కేంద్రీకరణ మరింత కొట్టవచ్చినట్టుగా కన్పిస్తుంది. మొత్తం 362 బ్యాంకుల్లోనూ, మొత్తం డిపాజిట్ల సొమ్ములో 22 శాతం రెండు బ్యాంకుల మధ్య సంకేంద్రీకరణ జరిగింది

ప్రయివేటు రంగంలో, రు 2 వేల 4 వందల కోట్ల పెట్టుబడి పెట్టడం జరుగుతుందని ద్వితీయ ప్రణాళిక అంచనా. కాని, వాస్తవంలో పెట్టిన పెట్టుబడి రు 3 వేల ఒక వంద కోట్లు అయింది. అనగా 7 వందల కోట్లు పెట్టుబడి అధికంగా వచ్చింది.

అందువలన, ప్రభుత్వ రంగం పెరుగుదల ప్రయివేటు రంగాన్ని ఏ మాత్రం బలహీనపరచలేదనేది సుస్పష్టం. పైపెచ్చు, రెండురంగాలు ఒకేసారి పెంపొందాయి. అదే సమయంలో ఇప్పుడు పెరిగినంతగా ప్రభుత్వ రంగం పెరిగివున్నట్లయితే ప్రయివేటురంగం ఇప్పటికన్నా వేగంగా పెరిగివుండేది, గుత్త పెట్టుబడి శక్తులు మరింత బలంగా వుండేవి.

గుత్త పెట్టుబడి శక్తులు ప్రభు

త్వంపై ఆధిపత్యం వహిస్తున్నాయని ఇప్పటికింకా చెప్పలేము. కాని, ఆ శక్తులు ప్రభుత్వంపై పెద్దగానే తమ పలుకుబడిని వినియోగిస్తున్నాయి వారి పలుకుబడి క్రమంగా పెరుగుతోంది

గుత్త పెట్టుబడి శక్తుల ఒత్తిడి మూలంగా, ప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేయాలన్న కోర్కెను కాలరాసింది. నిజానికి అటువంటి చర్య తీసుకొనపోతే, [illegible] ఫలితాన్నివ్వదు. గుత్త పెట్టుబడిశక్తుల ఒత్తిడి మూలంగా [illegible] పెట్టుబడిశక్తులు, ప్రభుత్వ విధానాల్లోనూ, విదేశాంగ విధానంలోనూ, మితవాద పుంతలు తొక్కించడంలో సఫలీకృతమయ్యాయి.

భారత గుత్త పెట్టుబడిదారులను సామ్రాజ్యవాదానికి అనుకూలురని చెప్పజాలం. భారతదేశం సామ్రాజ్యవాద యుద్ధకూటముల్లో చేరాలని వారు కోరడం లేదు; భారత ఆర్థిక వ్యవస్థ, విదేశీ గుత్త పెట్టుబడుల అదుపులకు లోనుకావాలని భావించడం లేదు. భారత గుత్త పెట్టుబడి శక్తులకుండే ఆశలు వాటికున్నాయి. భారతదేశం స్వతంత్ర పెట్టుబడిదారీ పథంలో అభివృద్ధి కావాలనేది ఆ శక్తుల కోరిక. ఏది ఏమైనప్పటికీ, పైన వివరించిన కారణాల దృష్ట్యా, మన సాంఘిక, రాజకీయ, ఆర్థిక జీవితంలో ఆ గుత్త పెట్టుబడి శక్తులు అభివృద్ధి నిరోధక శక్తిగా ఉన్నాయి. సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాతంత్ర ఉద్యమాన్ని నలిపి వేయడానికి సామ్రాజ్యవాదులు [illegible] భారత గుత్త పెట్టుబడి శక్తులపై ఆధారపడుతున్నారు.

విదేశీ గుత్త పెట్టుబడిశక్తులతో సహకారానికి ఎక్కువగా పోతున్నాయి. [illegible] దేశాలలోని భారత గుత్త పెట్టుబడిదారులు [illegible] సామ్రాజ్య దేశాల నుండి ఎక్కువ సహాయాన్ని కోరుతున్నారు. అటువంటి "సహాయానికి" దేశంలో "అనుకూల వాతావరణాన్ని" కలుగచేయాలని [illegible] ప్రయత్నిస్తున్నారు. వారు, [illegible]

మనదేశంలో ప్రజాస్వామ్యాన్ని [illegible] అత్యంత ముఖ్యమైన శక్తులు ఈ గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయి. కాంగ్రెసు పార్టీలోనూ, పార్లమెంటులోనూ, ప్రభుత్వంలోనూ, వారికి బలమైన ప్రతినిధులున్నారు. ఒక్కొక్క సంవత్సరం గడుస్తున్నకొద్దీ పాలకపార్టీకీ, గుత్త పెట్టుబడిదారులకూ సంబంధం దృఢతరమవుతోందనేది వాస్తవం

ఈ ధోరణి కొనసాగి బలపడితే పెట్టుబడిదారీ శక్తుల ప్రత్యక్ష ప్రతినిధుల చేతుల్లోకి గనుక అధికారం వెళితే ప్రభుత్వ రంగంలో ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ లక్షణాలు అభివృద్ధి అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది ప్రభుత్వరంగం ప్రజలకు వ్యతిరేకంగా గుత్తపెట్టుబడిదారులకు ఒక ఆయుధంగా తయారవుతుంది

ఒకేపార్టీ చేతిలో అధికారం బ్రహ్మాండంగా కేంద్రీకృతం కావడమూ; దానితోపాటు సంపద కూడా కొద్దిమంది గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో కేంద్రీకృతం కావడమూ; పాలకవర్గ పార్టీకి, గుత్తపెట్టుబడి శక్తులకూ సంబంధాలు బలిష్ఠంగా పెరుగుతూండడం ఇవన్నీ కూడా నిరంకుశత్వ ప్రమాదంలో అవినీతిని పెచ్చరిల్ల చేశాయి.

కమ్యూనిస్టుపార్టీ, ప్రజాతంత్ర శక్తులూ మరింత బలపడటానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దోహదం చేస్తుందేమోనని పాలకవర్గాల్లో బలిష్ఠమైన శక్తులు భయపడుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని మరింత కుంచించాలని ఆ శక్తులు కోరుకుంటున్నాయి [illegible] పెరుగుదలను ఈ ప్రజాస్వామ్యం ప్రోత్సహిస్తున్నదనేది, వారు చెప్పే [illegible] పార్లమెంటరీ వ్యవస్థ భారతదేశానికి సరిపడదని కొంతమంది వాదిస్తున్నారు

ప్రభుత్వంపట్ల ప్రజా హృదయంలో అసంతృప్తి పెరుగుతోంది;

(మిగతా 8వ పేజీలో)

చిత్ర జగత్తు

(8వ పేజీ తరువాయి)

లోకంలో మనం మంచినీ, మన చెడునూ గుర్తించటం కోసం, చెడును తొలగించటానికీ, మంచిని సాధించటానికీ అపారమైన కృషి చేస్తున్నాం. ఈ కృషిలో అభిప్రాయాలు కలవక తీవ్రంగా సంఘర్షణ పడుతున్నాం

మన "పుణ్యభూమి విలువలు" కూడా భౌతికమైనవే. లోకంలో కొందరు తిండికి లేక అలమటిస్తుండగా నాకు డజనుకొద్దీ లీటర్ల పాలు [illegible], పెట్రోలు తగలేసి పిక్నిక్కులకు వెళ్ళే అధికారం సహజంగా వున్నదా? ఇది తాత్విక సమస్యకదు. పచ్చి భౌతిక సమస్య. మనం పాటించే విలువల ఔన్నత్యం ఈ ప్రశ్నకు మనం ఇచ్చే సమాధానంపై ఆధారపడి వుంది.

ఆటా సౌందర్యం. సౌందర్యంకోసం కృషి చేసేవారూ, సౌందర్యాన్ని ఆరాధించేవారూ, సౌందర్యంకోసం మహత్తర త్యాగాలు చేసేవారూ, సౌందర్య పిపాస లేనివాళ్ళను ఈసడించేవారూ ఉన్నారు. కాని ఈ సౌందర్యమున్నది శాస్త్రరీత్యా [illegible] "భ్రమే" మిస్ యూనివర్సునూ, ప్రపంచంలోకెల్లా అనాకారిదాన్నీ తీసుకొచ్చి వారి శరీరాలలోని అణువుల మధ్యా పరమాణువుల మధ్యా [illegible] దూరాన్ని తీసివేసినట్లైతే ఇద్దరూ [illegible] ఉంటారు. ఏ నలుసు మిస్ యూనివర్స్ అయిందో తెలుసుకోవడం అసంభవం!

ఆహారంలో ఉండే [illegible] పదార్థాలే విషంలోకూడా ఉంటాయి. కాని [illegible] — ఏ అమెరికా వాళ్ళ [illegible] తినవలసిందే తిప్పు.

తాత్విక దృష్టిలో మా స్త్రీ శీలానికీ, [illegible] తేడా ఏమీలేదు. కాని మనం [illegible] పెంచుకుంటున్నాం ఇం[illegible] మందులు కనిపెట్టాలి, ఇంకా ఆస్పత్రులు పెట్టాలి. ఇంకా వైద్యులు తయారు కావాలి, [illegible] రోగులు [illegible] ప్రదర్శింపాలి.

తాత్వికంగా ప్రయోగాలు అంటూ ఏమీలేదు. మనకు కావలసింది ప్రయోగమనం, తాత్విక దృష్టితో [illegible] సత్యాన్ని గ్రహించవచ్చు, [illegible] మా జీవితానికి, సౌఖ్యానికీ, అభివృద్ధికీ అవసరమైన సత్యాలను శాస్త్రజ్ఞులే [illegible] చేస్తుంది. తాత్విక దృష్టితో మనిషి [illegible] మన భౌతిక వాంఛలకూ భౌతిక పరిస్థితులే ప్రతిబంధకాలైనప్పుడు మన మనస్సులు "మాయా లోకం"లో కూరుకుపోకుండా తేలి ఉండటానికి తాత్విక దృష్టి పనికి వస్తుంది మన పురాణాలు రాసిన వారికి ఈ సంగతి తెలుసు. [illegible] వేదాంతులైనా తాత్విక దృష్టితో [illegible] తత్త్వబోధ చేస్తారు. [illegible] బ్రహ్మపదార్థమే అయినప్పటికీ ఈ బ్రహ్మాండంలో "మాయ" ద్వారా ఏర్పడిన వైరుధ్యాలను మానవులు తమ మనశ్శక్తితో పరిష్కరించవలసి ఉన్నదు.

బాబూ మూవీస్ వారి 'మంచిమనసులు'లో సావిత్రి, నాగేశ్వరరావు